# మంత్రశాస్త్రము

తాళపత్రముల నుండి

మంత్రసిద్ధి, దైవసురక్ష, పితృ, భూత, ప్రేత,

...కార శక్తి ... విడియ...



# మంత్ర శాస్త్రము

చిదానంద యోగి తాళపత్ర గ్రంథము నుండి...

సిద్ధి, గురు, పితృ, భూత ప్రేత శక్తి సాధన

## అంబడిపూడి

జ్యోతిష్యం, యంత్ర మంత్ర తంత్ర వైద్య,

మానసిక చికిత్సకులు (1964)

: రూ. 25/- లు.


**అంబడిపూడి మానవ చైతన్య వికాస కేంద్రం**

స్థాపితం 1964

32-26-22, సుబ్బరాజుగారి ఇల్లు,

శ్రీ సత్యనారాయణస్వామి గుడి ఎదురుగా,

మాచవరం, విజయవాడ - 520 004 - ఫోన్ : 432683

# మంత్రశక్తి రహస్యం

**ఇచ్ఛా శక్తి**

నేను చేయగలను - చేస్తాను అని ఆత్మవిశ్వాసంతో అనడంవల్ల శక్తి ఉత్పత్తి అవుతుంది. ఏ మంత్రానికైనా సాధనకైనా ఇదే మూలం. ఇచ్ఛాశక్తిని ఇంగ్లీషులో "విల్ పవర్" అంటారు.

"నేను చేస్తాను" అని అనుకోవడం ద్వారా శరీరంలో ఉన్న శక్తులన్నీ కేంద్రీకృతం చేసి -- మెదడు ఉధృతంగా పని చేసేటట్టు చేయగలుగుతాము. దానికి శ్వాసక్రియ సహకరిస్తుంది. భవిష్యత్తును తెలుసుకోవడం, మనకు అనుకూలంగా మలచుకోడం సాధ్యమని మన పూర్వులు ఋజువు చేశారు.

శక్తి ఉంది. లేదనడం -- నమ్మకం లేదనడం తెలివి తక్కువతనం -- అజ్ఞానం. విషయం తెలుసుకునే ఓపికలేక, సాధనచేసే పట్టుదల లేక, వడ్డించిన విస్తరిలా జీవితం ఉండాలనుకునే తెలివితక్కువ వారు శక్తి లేదు -- గిక్తి లేదంటారు.

తెలియని విషయాలు తెలుసుకోవడం మానవ లక్షణం.

లేని శక్తిని సాధనచేసి పొందడం పురుష లక్షణం.

మంత్రం లేదు.... గింత్రం బూటకం--నశించాలి అనేవాడి వెంట నడిచి దెబ్బతినడం కన్న.

ఉంది. సాధించగలం -- చేద్దాం అనే ఆత్మవిశ్వాసం వున్నవాడి వెనకాల నడిస్తే విజయం పొందుతారు.

లేదనుకున్న వాడు ముందుకు సాగలేడు, ఏ పని చేయలేడు. ఎవరయినా తెచ్చిపెట్టాలి. చేసి గమ్యం -- లక్ష్యం -- శక్తి సాధన ఇవి లేకుండా ఎవరూ ఏమీ చేయలేరు. ఏమీ చేయలేనివారు వారిమీదా వీరిమీదా నిందలు మోపుతారు -- విమర్శిస్తారు.

చదువురాని శుంఠ రాజకీయాల్లో చేరి అల్లరిచేసినా, జ్ఞాని ఎప్పుడూ వున్నత పథంలో వుంటాడు. అంచేత జ్ఞానార్జన ముఖ్యం. ఎన్ని విప్లవాలు

వచ్చినా, రాజకీయాలు పల్టీలు కొట్టినా తెలివిగలవాడికే అగ్రతాంబూలం రాక్షసుల్లో.... దేవతల్లోనూ ఉంది.

జ్ఞానార్జన ఒక యోగం లాంటిది. ఫలితం కనపడదు --కఠోర దీక్షా, క్రమశిక్షణా, నిరంతర పరిశ్రమ అవసరం. రాజకీయాల్లో, ఇతర విషయాలు అలా కాదు. ఎంత అల్లరి చేయగలర,. ఎంతమంది జనాన్ని పోగుచేస్తారు? అని చూస్తారు.

నిజంగా ఆలోచిస్తే, లక్షమంది వెనకవున్నా, ముందున్నవాడే నాయకుడు. మనిషికి వున్న ప్రత్యేక శక్తి ఊహాశక్తి. ఊహద్వారా కోరికల్ని రూపొందించుకుంటారు మానవులు. కోరికకు ఊహకు సంబంధం వున్నా గెలుపు ఊహదే. కోరికల్ని చంపుకోడం -- నిగ్రహించుకోడం -- సర్దుకోడంకన్నా ఊహాత్మక శక్తిని సాధించడం దానిని అదుపులో పెట్టుకోడం అవసరం.

అందమైన అమ్మాయి... ఆమెతో పొందు ఇలా ఉంటుంది అనుకుంటేనే ప్రేమించగలడు. అలాగే ఊహాశక్తి - యీ పనులు చేయవచ్చు. ఈ పనులు చేయకూడదన్న అభిప్రాయాన్ని కలిగిస్తుంది.

ఊహ ఎంతదూరం పోతుందో, కోరిక కూడా అంతదూరం వరకు విస్తరిస్తుంది. శరీరంలో ఇంద్రియాలు ప్రధాన పాత్రను వహిస్తాయి. శ్వాసకోశం, చెవులు, కళ్ళు, ముక్కు, నాలుక, చర్మం, పాదములు, చేతులు, శక్తి ఉత్పాదకమైన మెదడు - చైతన్య శక్తినిచ్చే కుండలిని - ఇవన్నీ ఇంద్రియాలు. ఇవి శరీరాన్ని నిర్వహించి పనిచేస్తాయి.

అర్థం చేసుకోవడం, పద్యాన్ని గుర్తించడం, చక్కగా మాట్లాడం శీలము జీవనం - ప్రయత్నము తెలివిగా వుండడం... అవగాహనతో ముందుకు సాగడం మనిషి ఉజ్వల భవిష్యత్తుకు చాలా అవసరం.

ఇవన్నీ సవ్యంగా ఆచరించడమంటే అది ఆఖరు జన్మగా గుర్తించాలి. మనిషికి ఏడు జన్మలు. ఆఖరు జన్మలోనే పరిణితి, చెంది, గత జన్మల అనుభవాన్ని, తెలివినీ ఉపయోగించుకుంటాడు మనిషి.

చెప్పింది వినడం, పరిశీలించడం - ఇతరుల ప్రమేయం లేకుండా తనంతట తాను ఒక నిర్ణయానికి రాగలగడం బుద్ధి వికాసానికి లక్షణం.

తోచింది చేయడం మూర్ఖ లక్షణం - వివక్షతతో ఏది చేయాలో ఏది చేయకూడదో తెలుసుకొని పనిచేయాలి.

'బుద్ధి కర్మానుసారిణి' అని మన ప్రవర్తనకు మన జన్మకు సంబంధం ఉన్నది. మనసు అందించేదొక శక్తి ఉంది. వెండి రంగులో పలచన తాడుతో మనకూ ఆ శక్తికీ ముడిపడి వుంటుంది. ఒకరు ఇంగ్లండు - మరొకరు అమెరికా, మరొకరు భారతదేశంలో వున్నా ఏకకాలంలో ముగ్గుర్నీ కూడా ఒకే ఆట ఆడించగలదు ఆ శక్తి.

జరిగేది, జరిగింది, జరుగుతున్నది శక్తి ప్రేరితాలు. మనం అనుకున్న విధంగా జరగవు. కాని జ్ఞానార్జనతో జరిగేది తెలుసుకోవచ్చు. చరిత్ర తిరగేస్తే ఎందరి పేర్లో హఠాత్తుగా పైకి వచ్చినట్టు కనిపిస్తాయి. ఉదాహరణకు 'జోన్ ఆఫ్ ఆర్క్' సంగతి చూడండి.

జోన్ ఆఫ్ ఆర్క్ -- చిన్నతన జీవితం అమ్మాయి ఏకాంతంగా, ఏకాకిగా మామూలుగా గడిపింది.

ఆమెకు ఏదో ఆ శరీరవాణి వినిపించడం, దాని ప్రేరితురాలై ఉద్యమం నడిపించింది. జనాన్ని యుద్ధరంగంలో మగరాయుడిలా నడిపించి విజృంభించింది. ఇది విధిప్రేరితం అంత పనివాడు చేశాడా? ఎలా చేశాడు అని మనం అప్పుడప్పుడు కొందరి గురించి ఆశ్చర్య పోతుంటాము. మనిషి కారణజన్ముడు కూడా కావచ్చును.

దీనికి అంతా కారణం శక్తి, మనకు వెలుతురుంది. వెలుతురు చూడగలం కాని, రేడియో ధార్మిక శక్తిని కంటితో చూడలేముకదా, వేగము, శక్తి, మన కలల్లో మనకు అవగాహనకు అవకాశము యిచ్చినా మనం గ్రహించలేక పోతున్నాము. అంటే మన విషయగ్రహణ శక్తి చాలదన్నమాట. అందుకే శక్తి సాధనకోసం ప్రయత్నించాలి.

మనం ఎవరు? మనకు చుట్టూ వున్న వాతావరణానికి గల సంబంధము ఏమిటి? ముందేం జరుగుతుంది? అని గ్రహించడం కోసమే మానవాతీత శక్తులు ఉపయోగించాలి. ప్రతి మనిషిలో శక్తి వుంది. దానిని ఉపయోగించడం తెలుసుకోవాలి.

తెలివి ప్రతివాడికి ఉంటుంది. తెలివిని జీవితంలో ఉపయోగించుకో లేకపోతే తెలివివుండి ఏమి ఫలం? ఒక్కొక్క విషయం గ్రహిస్తుంటే మనకెప్పుడో యిదివరకే విన్నట్లు, తెలిసినట్లు అనిపిస్తుంది.

మనిషి కష్టాలను తప్పించుకొని సుఖపడాలని తాపత్రయ పడతాడు. కొన్ని సుఖాలను కష్టాలను తెస్తాయి. అట్లాగే కొన్ని కష్టాలు సుఖాలను యిస్తాయి. కష్ట సుఖాలు సమభావంతో చూడగలగాలి. దానికి శరీరాన్ని అదుపులో పెట్టుకుని అవసరానికి తగిన విధంగా వాడుకోగలిగే స్థితిలో శరీరాన్ని తయారుచేయాలి.

చన్నీటి స్నానం జలుబు తెస్తుంది, గాలి లేకపోతే నేనుండలేను. ఇలాంటివన్నీ ఐహికమైనవి. మంచుగడ్డల మధ్య పెట్టినా, మంటల మధ్య పెట్టినా భరించగల శక్తి మనిషి సాధించాలి.

యోగ-మంత్ర-తంత్ర శక్తులవల్ల ఈ క్రింది ఫలితాలను పొందవచ్చును ఈ లోకంలో, ఇతర లోకాల్లో, ఎక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకోవచ్చును నోరు కదపకుండా మన భావాన్ని యితరుల బుర్రలలోకి తోయ వచ్చును. మన కనుగుణంగా వారిని నడిపించవచ్చు.

పూర్వజన్మ రహస్యం కనుగొనవచ్చును. ఇతరుల జన్మరహస్యాలన పొందవచ్చు. మన సందేశం ఎంత దూరమైనా ఎవరికయినా పంపవచ్చు ముందుగానే మరణం - తదితర విషయాలను గ్రహించగలము. ప్రార్థన, సాధన మంత్ర తంత్ర శక్తులను మనకు ఇతరులకు శుభకరంగా ఉపయోగించవచ్చు

మనసును నిర్మలంగా ఉంచుకోవాలి. శరీరాన్ని శుభ్రముగ ఉంచుకోవాలి. వాక్కును శుద్ధిచేసి, శక్తివంతం చేసేదే మంత్రం. దానితోపాట శుద్ధికర్మలకు పనికివచ్చే వస్త్రము, లోహము మొదలగునవి కావాలి ఇష్టదేవతోపాసన తో ప్రయత్నించాలి.

శుద్ధిచేసిన తరువాతనే నిష్టతో మంత్రములను పఠించాలి. కేవలం వ వేసినంత మాత్రాన మంత్రాలు పని చేయవు. మంత్రాలు అనుభవం రచింపబడినవి. వాటిని గురుముఖంగా నేర్చుకోవడం చాలా అవసర ఎందుకంటే సాధనలో లోపాలను అనుభవపూర్వకంగా తెలుసుకోవచ్చున

సక్రమంగా సాధన జరగడానికి గురువు అవసరం. కానీ దీక్షతో ఆత్మవిశ్వాసంతో కృషి చేసినప్పుడు స్వయంగా శక్తులను సాధించగలరు.

**చిత్తశుద్ధి**

నిర్మలమైన మనస్సును కేంద్రీకరించిన వాడు అన్నమాట తప్పకుండా జరుగుతుంది. మంత్రబలం కంటే మానసిక బలం గొప్పది. రామా రామా అని వందలు వేలు వ్రాసేవారికంటే ఒక్కసారి ఏకాగ్రతతో రామా అంటే చాలు ఫలితం దక్కుతుంది, బలం వస్తుంది.

పండితులు, మేథావులు తంత్ర మంత్రశక్తులు అభ్యసిస్తే, సామాన్యులు తన మనశ్శక్తి ప్రదర్శించడం మనం అప్పుడప్పుడు చూస్తూవున్నాము.

ఓం ఓం - హరి ఓం అని ప్రార్థించినా చాలు! పాండిత్యం అక్కర్లేదు, ఏకాగ్రత కావాలి.

- గాయత్రి మంత్రం శ్రద్ధతో, నిష్ఠతో జపిస్తే ఎన్నో ఫలితాలను పొందవచ్చు.

రోజూ గుడిచుట్టూ ప్రదక్షిణ చేస్తూ కోరికలు భగవంతునికి తెలియచేయవచ్చు. అవుతుందని, దేవుడు వింటాడని నమ్మకం కావాలి.

భగవంతుడు యిస్తాడో, యివ్వడో అప నమ్మకముతో తెలివి తక్కువగా ప్రవర్తిస్తే ఎలాగ?

రామ అంటారో మరా అంటారో తెలియని స్థితికి భక్తి పారవశ్యం, మానసిక కేంద్రీకరణ కావాలి. అప్పుడే మనం అన్నది అది అవుతుంది. వందలూ వేలు మంత్రజపాలు కేంద్రీకరణ కోసమే.

శబ్దాలు ఉచ్చరిస్తున్నప్పుడు శరీరంలో శక్తితరంగాలు పుడతాయి.

**వశీకరణం**

చాలామందికి మిత్రుల్ని, అమ్మాయిలన్నూ వశం చేసుకోవాలని ఉంటుంది. ఎలాగ ఎలాగ అని గందరగోళం అవుతారే కాని క్రమబద్ధంగా ప్రయత్నించరు.

**మంత్రము**

ఓం నమః ఆది పురుషాయ (వశం చేసుకోదలచిన వారి పేరు) స్వాకర్షణ కురుస్వాహా అని వేయిసార్లు జపించిన వశమగుదురు.

నల్ల ఉమ్మెత్త ఆకుల రసంతో గోరోజనము కలిపి, గన్నేరు పుల్లతో భుజపత్రిపై మంత్రమును "కావలసినవారి పేరు చేర్చి" వ్రాయవలెను. దానిని చంద్రకట్టెల నిప్పుపై కాల్చిన నూరు యోజనముల దూరంలో ఉన్న వారయినా నిస్సంశయముగా ఆకర్షింపబడి రాగలరు.

అనామిక (ఉంగరపు) వ్రేలు రక్తముతో భుజపత్రి (ఇది ఎండిన అరటి ఆకువలె సన్నని కాగితంలా ఉంటుంది) పై మంత్రము, పేరుతో గూడా వ్రాసి, దానిని తేనెలో వేసి ఉంచినచో స్త్రీలు, లేక పురుషులయినా అత్రముతో గూడిన వారలై ఆకర్షింపబడుదురు.

**శీఘ్రముగా రాగల వశీకరణ ప్రక్రియలు**

బ్రహ్మదండి, వస, చెంగల్వకోష్టులను చూర్ణించి ఆదివారం రోజున ఎవరిచే తాంబూలంలో కలిపి తినిపింతురో, వారు వారెట్టి కఠినుడైననూ, తాంబూలం తినిపించిన వారలకు వశమైయుందురు.

నీళ్ళతో మర్రివేరును నూరి, విభూతి కలిపి ముఖమున బొట్టుగా ధరించిన, దానిని చూసిన వారెల్లరూ బొట్టు పెట్టుకున్న వారిపై ప్రీతి కలిగియుందురు.

పుష్యమీ నక్షత్రమున తెల్ల గల్జేరును దెచ్చి "ఓం నమః క్లీం క్లీం సర్వలోక వశంసశాయ సర్వ్యోవశ్య కురుకురు స్వాహా॥" అను ఈ మంత్రముతో 28 సార్లు మంత్రించి, హస్తమందు త్రిలోహ తావీజును ధరించిన సర్వంజనులు వశమగుదురు. సర్వత్ర గౌరవము పొందుదురు.

ఉత్తరేణి వేరును నల్లని ఆవుపాలలో మర్దించి, గోలీలుగా చేసి యుంచుకొనవలెను. ఆ గోలీని వశీకరణ మంత్రముచే 128 పర్యాయములు మంత్రించి, దానిని సానపై అరగతీయుచూ 'క్లీంకారీ సకల వశ్యం కురుస్వాహా' అని తలచుచూ, దానిని నొసట తిలకముగా ధరించిన సకల జనులు వశులగుదురు.

కుంకుమ, రక్తచందనం, గోరోజనము, పచ్చ కర్పూరము సమభాగాలుగా నల్లని ఆవుపాలతో నూరి దానిని 1708 పర్యాయములు "ఓం క్లీం ఓహ అముకం (పేరు) మే వశం కురుకురు స్వాహా॥" అని, మంత్రించి తిలకము

ధరించునపుడు 27 సార్లు జపించిన అధికారులు, పెద్దలూ వశులగుదురు. కోరిన వారి పేరున అముకం అన్నచోట చేర్చినప్పుడు వారు కూడా వశమయి యుందురు.

సహదేవి చెట్టు వేరులతోసహా తెచ్చి నీడన యెండించి, చూర్ణముచేసి ఆ చూర్ణమును మంత్రంతో మంత్రించి, తాంబూలంలో ఎవరికి తినిపించిన వారు వశ్యమగుదురు.

**మంత్రము :**

"ఓం అం హ్రీం క్రోం ఐం క్లీం సౌ సహస్రార హుంఫట్ స్వాహా॥" 10 వేలసార్లు జపించాలి, సిద్ధి పొందగలరు.

"ఓం ఆం బం క్లీమ్ క్రోధసుదర్శనాయ హుం ఫట్ స్వాహా॥" అన్న మంత్రం 10 వేలసార్లు జపించిన జనులు వశమగుదురు.

హస్త నక్షత్రం వున్న ఆదివారం రోజున తంటెపు వేరును తెచ్చి దండగా ధరించిన సకల జనులు వశమగుదురు. దీనికి ముందుగా పై రెండు మంత్రములలో దేనితోనయినా ముందుగా ఒక వేయిసార్లు జపించి అభిమంత్రించవలెను.

తెల్ల గురిగింజలు వశీకరణ క్రియలకు ఎక్కువగా వాడుతారు. వశీకరణ క్రియలలో ఉత్తమోత్తమ ప్రక్రియ తెల్లగురువింద గింజ యనుటలో అసహజము లేదు.

మంజిష్ట (పసుపు) కుంకుమపూవు, అజాముద మనబడు వాయు, కలబందరసంతో నూరి, చితాభస్మం కలిపి గోలీల్లుగా చేయవలెను. ఈ క్రియ పుష్యమీ నక్షత్ర సమయంలోనే చేయవలెను. ఈ గోలీలను ఆహార పానీయాదులలో ఎవరికి కలిపి యిచ్చిన వారు వశమగుదురు. దీనిని చూర్ణముచేసి ఎవరి నెత్తిపై జల్లినను లేక ఆ గోలీలను తాకించిననూ వారు వశమగుదురు.

చంద్రగ్రహణ కాలంలో శ్వేత అపరాజితము వేరునుదెచ్చి ఆహార పదార్థములలో కలిపి తినిపించినచో వశమగుదురు.

భరణీ నక్షత్రంలో ఉసిరిక వేరు విశాఖ నక్షత్రంలో మామిడి వేరు, పుబ్బా నక్షత్రంలో దానిమ్మ వేరునుదెచ్చి యీ మూడింటిని పుష్యమీ నక్షత్రం నాడు ఏకంచేసి దండగా ధరించినచో సర్వే సర్వత్రా రాజపూజిత. ఆఫీసులలో,

కోర్టులలో, జయము కలుగును. ఆశ్లేషా నక్షత్రంలో నాగకేశరము వేరుదెచ్చి చేతికి ధరించిన రాజాధి రాజులయిననూ లోబడతారు.

రాత్రి కాలంలో మేక రక్తంతో తెల్లవార్లూ రాజు-అధికారి పేరు వ్రాసి తడిపి పదివేలసార్లు హోమము చేసిన రాజు-అధికారి వశమగును.

తెల్లఆవాల పూలను తేనెతో కలిపి రాత్రియందు రాజవశీకరణ సాధనగా పదివేలు హోమముచేసినను కోరిక సఫలమగును.

గోరోజనం, సహదేవీ వేరు నూరి నుదుట తిలకం ధరించిన సర్వజీవన అందరూ వశమగుదురు.

మేడి వేరును, గోరోజనమును నూరి ఆ మిశ్రమాన్ని తిలకంగా ధరించిన జనులు వశమగుదురు.

దేవదారు, తెల్లఆవాలు మర్దించి గోలీలుగా చేసి పుక్కిట నుంచుకొని ఎవరితోనయిననూ మాట్లాడితే ఆ ఎదుటివారు వశమగుదురు.

కుంకుమ పువ్వు, తగరం, చెంగల్వకోష్టు, హరిదళం (కాళం) మణిశిల, ఉంగరపు వ్రేలు రక్తముతో కలిపి నుదుట తిలకం ధరించిన వాడి దృష్టినుంచి ఎవరు తప్పుకొనలేరు. అతనికి వశమై వుందురు.

గోరోజనం, పద్మపత్రం, ప్రేతఖణము, రక్త చందనం, అన్నీ కలిపి కాటుక కంటికి పెట్టుకున్న వానిని జూచిన వారెల్ల వశులగుదురు.

తెల్ల గురివిందలు, నీడలో ఎండిన నల్ల ఆవుపాలలో నూరి తిలకముగా ధరించిన సర్వులు వశమగుదురు.

**సర్వగ్రహ పీడా నివారణము**

జిల్లేడు వేరు, ఉమ్మెత్త, ఉత్తరేణి వేరులు, గడ్డివేరు (దూర్వా) మర్రి, రావి, జమ్మి వేరులు, జమ్మి ఆకు, మామిడి ఆకు, మేడి ఆకులను, ఆవు పాలుగల మట్టిమూత (పాత్ర)లో నానవేసి నేయి పోసి, బియ్యం, సెనగలు, గోధుమలు, పెసలు, నువ్వులు, గోమూత్రం, తెల్లఆవాలు, దర్భ, చందనం కలిపి శనివారం సాయంకాలం ఆ పాత్రను రావిచెట్టు మీద పెట్టి వచ్చిన సర్వగ్రహ పీడలు తొలగును. ఈ క్రింది మంత్రముతో యీ పనిని చేయవలెను.

"ఓం నమో భాస్కరాయ మమ (నాయొక్క) సర్వగ్రహ పీడా నివారణం కురుకురు స్వాహా" అని వెయ్యిసార్లు జపించవలెను.

తెల్లగరికను నల్ల ఆవుపాలతో నూరి శరీరమునకు పూసుకొని ఎవరి వద్దకు పోయినను వారు వశమగుదురు.

ఆదివారం నల్ల ఉమ్మెత్త పంచాంగములు (పూవు, కాయ, ఆకు, పుట్ట వేరు) తెచ్చి కర్పూరం, కుంకుమ పూవు, గోరోజనంతో కలిపి నూరి తిలకంగా నొసట ధరించిన అరుంధతి వంటి స్త్రీ కూడా మోహించును.

కాకజంఘ (ఎలుమసంధి) తగరుచెక్క, కుంకుమపూవు, శుక్లము రక్తము కలిపి భోజనమున స్త్రీకి తినిపించాలి. తిన్న ఆ స్త్రీ యావజ్జీవము వశీభూతమై వెంటనుండగలదు.

చితాభస్మం, వస, కోష్టు, తొగరుపువ్వు సమభాగాలుగా చూర్ణించిన దానిని స్త్రీ తలపై జల్లిన స్త్రీ వశమగును.

తమలపాకు రసంలో హరిదళం, మణిశిలను కలిపి ఆదివారం రోజు మర్దించి తిలకంగా ధరించిన స్త్రీ వశమగును.

గోదంతం, మానవ దంతము కలిపి నూనెతో అరగదీసి బొట్టు పెట్టుకొనిన ఎంతటి గయ్యాళి గంపైనా వశమగును.

గురువారం రోజున రససింధూరం, గంగసింధూరం, అరటిదుంప రసంతో నూరి బొట్టు పెట్టుకొని స్త్రీ సమీపమునకు పోయిన ఆ స్త్రీ వశురాలుగా వుండును.

మాలతీ పువ్వులతో పట్టుదారంతో చేసిన వత్తిని ఆముదం పోసి దీపంగా వెలిగించాలి. నర కపాలములో ఆ దీపము నుంచవలెను. ఆ మసిని కాటుకగా చేసుకొనవలెను. ఆ కాటుక ధరించి ఏ స్త్రీని జూచినను ఆ స్త్రీ వశమగును.

**ఆకర్షణ**

మణిశిల, కర్పూరము, అరటిదుంప రసంతో కలిసి బొట్టు పెట్టుకొనిన వానిని జూచిన వారలు ఆకర్షితులగుదురు.

దానిమ్మ పంచాంగములను, తెల్ల గురివిందలు నూరి బొట్టు పెట్టుకొనిన మన మాట విందురు.

హరిదళం, పెన్నేరులను అరటిరసంతో మర్దించి గోరోజనం కలిపి బొట్టు పెట్టుకున్నవారు మోహింప చేయగలరు.

## మంత్ర శక్తి

మంత్రం ఎంతటి రహస్యమయినదయినా, శ్రద్ధాశక్తులు గల శిష్యునకు గురువు చెప్పవలెను. శ్రీదేవి యందు శక్తి కలిగి గురుముఖతహ పంచదశీ మంత్రరాజాన్ని పొందిన శ్రీవిద్యోపాసకులయిన వారికి మాత్రమే మంత్రాలు ఫలితాన్ని యిస్తాయి. అందుకే గురోపదేశం చాలా అవసరం.

మంత్రాలలో శ్రీవిద్య, శ్రీవిద్యలో ఆదివిద్య, శ్రేష్టమైనట్లు అందుకే శక్తులలో లలితాదేవి శ్రేష్టమైనట్లు, పురములలో, శ్రీపురము శ్రేష్టమైనట్లు, శ్రీవిద్యోపాసకులలో పరమశివుడు శ్రేష్టుడయినట్లు, దేవీ సహస్రనామాలలో లలితా సహస్రనామాలు శ్రేష్టమయినవి. వీటిని పఠించడము వలన శ్రీలలితాదేవి ఆనందం పొందుతుంది. శ్రీ చక్రమందు లలితా మాతను బిల్వదళ, పద్మ, తులసీదళములచే సహస్రనామాలతో పూజించేవాడు లలిత అనుగ్రహానికి పాత్రుడవుతాడు. శ్రీ చక్రార్చన చేసి పంచదశాక్షరీ జపానంతరం యీ సహస్రనామ పారాయణ చేయాలి. జప పూజాదులు చేయలేని పక్షంలో నిత్యం పారాయణ చేయాలి.

ఈ పారాయణ పూజా జపంవల్ల కలిగే ఫలం పొందుతారు. శ్రీ చక్రార్చన, శ్రీ విద్యాజపం, సహస్రనామ పారాయణ, సంధ్యావందనాది నిత్యకృత్యాలవలె రోజూ తప్పకుండా చేయాలి. భక్తులు పూజ, జప, నామ పారాయణులు మరచిపోకూడదు.

పూర్వం శ్రీదేవి భక్తులకు శ్రేయస్సును కలిగించాలనే దృష్టితో వశిన్యాది వాగ్దేవతలను పిలిపించి "ఓ వాగ్దేవతలారా! నా మాటలు ఆలకించండి. మీరు నా అనుగ్రహంవల్ల పొందిన సకల విద్యాసంపన్నులు, కనుక నా భక్తులకు మార్గదర్శకులుగా శ్రీచక్ర రహస్యాన్ని గ్రహించిన మీరు సహకరించండి. రహస్యాలతో కూడిన సహస్రనామ స్తోత్రాన్ని మీరు భక్తుల అందుబాటులో ఉంచండి. అదే నాకు ఆనందం" అంది.

ఒకానొక సమయంలో సభలో సింహాసనాశీన అయి వుండగా వచ్చిన బృందారక సందోహానికి శ్రీదేవి దర్శనమిచ్చినది. బ్రహ్మాణి సమేతంగా బ్రహ్మాదిదేవతానీక అనేక కోట్ల సంఖ్యలలో శ్రీదేవి సేవార్థం వచ్చారు. కోట్ల సంఖ్యగల లక్ష్మీనారాయణులు కోట్ల సంఖ్యగల గౌరీశంకరులు వచ్చారు. మంత్రిణీదేవి, శ్యామలాంబ, దండనాయిక, అయిన వారాహీదేవి, అసంఖ్యాక నామరూపాలు గల శక్తులూ జగన్మాత సందర్శనము కోసం వచ్చిన బ్రహ్మాదులూ, సనకాదులూ, వ్యాసాదులూ రాగా ఆ సభ అందరికీ శ్రీదేవి దర్శనమిచ్చింది. వచ్చిన దేవతలందరూ శ్రీదేవిని సందర్శించి మధోచిత సనాదులపై ఆసీనులుకాగా శ్రీ లలితాదేవి యొక్క కరుణాకటాక్ష యుక్త చత్రసంజ్ఞా పేరితు లయిన వశిన్యాది వాగ్దేవతలు లేచి నమస్కరించి స్వవిరచిత సహస్రనామాలతో లలితాదేవి స్తోత్రం చేయసాగారు.

"శ్రీ చక్రంలో నన్ను పూజించి పంచాక్షరీ మంత్రం జపించి అనంతరం సహస్రనామ పారాయణ చేయాలి" అని దేవి సూచించింది.

"శ్రీ చక్రార్చన చేసినా, చేయకపోయినా, మంత్ర జపం చేసినా, చేయకపోయినా నా ప్రీత్యర్థం సహస్ర నామాలను మాత్రం సదా పారాయణ చేయాలి అని శ్రీదేవి సూచించింది".

శ్రీదేవి అజ్ఞానుసారం నాడు మొదలు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరాదులు, శ్యామలాంబాది వక్తులు ఈ సహస్రనామం దేవి ప్రీతికి సదా పఠించుచున్నారు.

మంత్రాలలో వాడిన అక్షరాలు ధ్వని మాత్రమేగాక శక్తిని, ధైర్యాన్ని పుట్టిస్తాయి.

ఈ క్రింది స్తోత్రం చూడండి.

## ఆంజనేయ స్తోత్రం

రం రం రం రక్తవర్ణం దినకరవదనం తీక్షదంష్ట్రా కరాళం
రం రం రం రమ్యతేజం గిరిచలనకరం కీర్తివంశాది వక్త్రం
రం రం రం రాజయోగం సకలశుభవిధింప సఖేయళబేద్యం
రం రం రం రాక్షాసాంతం సకలదిశయదం రామదూతం నమామి
ఖం ఖం ఖం ఖడ్గహస్తం విషజ్వరహరణం వేదవేదాంగదీపం

ఖం ఖం ఖం ఖడ్గరూపం త్రిభువన నిలయం దేవతామ ప్రకాశం
ఖం ఖం ఖం కల్పవృక్షం మణిమయ మకుటం మాయ మాయస్వరూపం
ఖం ఖం ఖం కాలచక్రం సకల దిశయశం రామమాతం నమామి
ఇం ఇం ఇం ఇంద్రవంద్యం జలిధికలనం
ఇం ఇం ఇంద్రవంద్యం జలధికలనం సౌమ్యసామ్రాజ్యం లాభం
ఇం ఇం ఇం సిద్ధియోగం సతజనసదయం ఆర్ష్యపూజ్యార్చితాంగం
ఇం ఇం ఇం సింహనాదం అమృతకరతలం ఆది అంత్య ప్రకాశం
ఇం ఇం ఇం చిత్స్వరూపం సకలదిశయశం రామదూతం నమామి
సం సం సం సాక్షిభూతం వికసిత వదనం పింగలాక్షం సురక్షం
సం సం సం సత్యగీతం సకలమునునితం శాస్త్ర సంపత్కరీయం
సం సం సం సావధానం నేపుణసులలిత నిత్యతత్త్వ స్వరూపం
సం సం సం సావధానం సకలదశయశం రామదూతం నమామి
హం హం హం హంసరూపం స్ఫుటవిసటముఖం సూక్ష్మసూక్ష్మావతారం.
హం హం హం అంతరాత్మం రవిశశినయనం రమ్యదగం భీరభీమం
హం హం హం అట్టహాసం సురవనిలయం ఊర్ధ్వరోమంకరాశం
హం హం హం హంసంహం సకల దిశయం రామదూతం నమామి

## స్త్రీ వశీకరణము మంత్రం

ఓం నమః కామాక్షిదేవీ (అముఖీం) మేవశం కురుకురు స్వాహాః

ఏం చేయాలి? : ఈ మంత్రమును మొదట (1008 సార్లు) జపించిన శుద్ధి యగును. అటుపిమ్మట దిగువ నుదహరించిన ప్రయోగాలకు (వస్తువులకు) 108 సార్లు మంత్రించిన ఆయా వస్తువులు ఉపయోగించవలయును ఆయా వస్తువులను చెప్పిన విధంగా ఉపయోగించిన తప్పక వశీకరణమగును. మరియు అముఖీం అనుచోట తాను వశపరచుకొనదలచిన స్త్రీ పేర్లు నుచ్చరించవలెను.

1. ఆదివారము అమావాస్య రోజున నల్ల ఉమ్మెత్తచెట్లను విధి యుక్తముగా (ధూపదీప నైవేద్యములతో పూజించి) సమూలంగా దానితో గోరోజనము, కర్పూరం, కుంకుమపువ్వు, శ్రీగంధము చేర్చి చక్కగా మర్ధించి నుదుట తిలకం పెట్టుకున్న వారికి ఎటువంటి స్త్రీ అయినను వశమగును.

2. మంగళవారము లేక ఆదివారమునాడు కుక్కలు కలియుచుండగా జూచి అప్పుడే అంజూర కొమ్మ నొకటి తెచ్చి ఆ రెండు కుక్కల మధ్యన ఆ కొమ్మతో కొట్టి ఆ కొమ్మను నీడలో ఎండవేయాలి. యెండిన ఆ కొమ్మను కాల్చి భస్మం చేయవలెను. ఆ భస్మములో మూత్రముకాని, ఉమ్మికాని కలిపి జొన్న గింజంత మాత్రలు చేయవలెను. ఆ మాత్రతో స్త్రీని కొడితే ఆ స్త్రీ తన మానధనములతో వశమగును. ఈ యోగం "నాగార్జున తంత్రము" లోనిది.

3. కాటిలోని బూడిద, వస చెంగల్వకోష్టు, కుంకుమపువ్వు (కేసరి) గోరోజనము ఈ వస్తువులు చూర్ణం చేసి యుక్తతిధివారం రోజున స్త్రీపై జల్లిన స్త్రీ వశమగును.

4. జిహ్వామలము, నాసామలము, కర్ణమలము, దరితమలం, నఖమలము, అను ఈ పంచమలములు తాంబూలములో పెట్టి తినిపించితే యెటువంటి కఠినహృదయముగల స్త్రీ అయినను వశమగును. ఈ యోగం బృహత్ కౌతుక రత్నాకరములలోన చెప్పబడి యున్నది.

5. స్త్రీ నడచునపుడామె యెడమ కాలిక్రింద మన్నుదెచ్చి బొమ్మను చేసి ఆమె తల వెంట్రుకలు సంపాదించి ఆ బొమ్మ తలకు అంటించి, తన వీర్యములో కొంత సింధూరమును కలిపి ఆ బొమ్మకు పులిమి పిమ్మట నీలి వస్త్రములో దానిని చుట్టిపెట్టి ఆ స్త్రీ ఇంటి బహిద్వార సమీపమున ఎడమ ప్రక్కన పాతిపెట్టవలెను. అట్లు చేసిన స్త్రీ వశమగును. ఇది సిద్ధ క్రియ.

6. అత్తిపత్తి ఆకు రసమును తన చేతికి పూసుకొని అందు కామేశ్వరీ బీజము. మంత్రం : "ఓం క్లీం నమః" అని వ్రాసి ఏ స్త్రీని ముట్టుకొనునో ఆ స్త్రీ తప్పక వశమగును.

7. ఆదివారముతో కూడిన అమావాస్యరోజున బ్రహ్మదండి చెట్టును తెచ్చి దానిని భస్మం చేసి పై మంత్రమును (108 సార్లు ) మంత్రించి స్త్రీ మీద జల్లిన ఆమె వశమగును.

8. పోకవక్కను తన వీర్యమందు నానబెట్టి అందుగోరోజనము, పచ్చకర్పూరం, కేసరి వీటిని చేర్చి ఆ వక్కను చూర్ణంచేసి తాంబూలములో ఏ స్త్రీచేత తినిపించెదరో ఆమె తప్పక వశమగును. ఇది సిద్ధియోగము.

9. అష్టగంధము - అనగా శ్రీగంధము, గోరోజనము, కస్తూరి, కేసరి, నాగరమోత (తుంగ గడ్డలు) దేవదారు, హారతి కర్పూరము, కృష్ణాగరు ఈ వస్తువులను గంధం తీసి అందులో అరటిబొందె రసమును కలిపి యిష్టమయిన స్త్రీని మదిలో తలచుకొని తిలకం పెట్టుకొనిన ఆ స్త్రీ నలభై రోజులలో తప్పక వశమగును.

10. జాతిపూలను (మాలతీ పుష్పములను) తెల్లనిగుడ్డలో మడచి వత్తినిచేసి దాల్చినీపట్టను గంధం తీసి ఆ గంధమును వత్తికి పట్టించి మనుజుని తలపుర్రె నొకటి గొనివచ్చి అందులో ఆముదమును పోసి ఆ వత్తిని వేసి దీపమును వెలిగించి కాటుకపట్టి ఆ కాటుకు కన్నులయందుంచుకొని స్త్రీని జూచిన ఆ స్త్రీ తప్పక వశమగును. ఇది మహాగోప్యం.

11. శనివారం రోజున ఎర్రగన్నేరు చెట్టువద్దకు పోయి తూర్పు దిక్కున పాలినవేరును గోసుక రావలెను. తాను వలచిన స్త్రీ నడచిన చోట ఎడమకాలి అడుగులో తలక్రిందులుగా బొమ్మను వ్రాసి (అనగా అడుగులో వ్రేళ్ళ దిక్కున కాళ్ళను, మడమ దిక్కున తలనుండునట్లు వ్రాసి)ఆ బొమ్మనాభిలో ఆ వేరును మోపవలయును. ఆ స్త్రీ వశమగును. ఈ క్రియ అనుభవ మంత్ర శాస్త్రములో చెప్పబడియున్నది.

12. "ఓం-క్రోంశ్రీం-ధం-స్వాహా ఇది సప్తాక్షరీ మహామంత్రం. ఈ మంత్రమును జపించుచు, నేలతాటి గడ్డయున్ను గోరోజనమున్ను కన్యపడుచుతో నూరించి తాను వలచిన స్త్రీ నెత్తిన పులిమిన యెడల వశమగును.

13. "ఓం చాముండేజయ అంబేమోహన వశమానయ (అముకీం) స్వాహాః" పుష్పములకు ఈ మంత్రమును (108 సార్లు) మంత్రించి తాను వలచిన స్త్రీకి పంపాలి. ఆ పూవులు ధరించినంత మాత్రమున వశమగును. ఆముకీం అనుచోట ఆ స్త్రీ పేరునుపెట్టి మంత్రమును జపించవలెను.

14. "ఓం కృష్ణాక్షి కృష్ణముఖీ కృష్ణసర్వాంగీయస్యహస్తేపుష్యదా స్వామి తమవశ్యం వళమానయయదిన భవతి తధాబ్రహ్మాహోరుద్రాభవతి స్వాహాం" ఇది కృష్ణాక్షిమంత్రం, ఈ మంత్రమును (108 సార్లు) తెల్లని పువ్వులకు మంత్రించి స్త్రీకిచ్చిన ఆ స్త్రీ తప్పక వశమగును.

15. వెర్రికుక్క కుడివైపు ఎముకను గొని తెచ్చి దానిపై తాను వలచిన స్త్రీ యొక్క పేరును వ్రాసి ఆ ఎముకను కాటిలోని నిప్పుపై కాల్చవలెను. ఆ పేరుగల స్త్రీ తప్పక వశమగును.

16. జాజిపువ్వు, ఉమ్మెత్తపువ్వు, అడవిపువ్వు, తెల్లగంటెన, ఉత్తరేణి, జాజివిత్తులు, పిల్లిపీచర, రుద్రజడ ఈ వస్తువులు నెయ్యి తేనెలో మర్దించి మలపంచకము అనగా (తన యొక్క చమట, ఉమ్ము, రక్తము, మూత్రము, శుక్లము) కలిపి భక్ష్యపదార్థములతో స్త్రీకి తినిపించితే ఆ స్త్రీ తన మానధన సంపదాదులతో వెంటనే వశమగును.

17. తెల్ల ఆవాలు, నేల ఉసిరిక, శ్రీగంధము, చెంగల్వకోష్టు వటము, పసుపు, ఇవి ధూపము వేసికొనిన స్త్రీ వశమగును.

18. ఊరపిచ్చుకను (ఆడదానిని) చంపి దాని పొట్టను చీల్చి అందులో శుక్లమునిడి, దానినొక మట్టి మూకుడిలో నుంచి అందులో కొంత ఆత్మజలములు పోసి దానిపై మరియొక మూకుడు బోర్లించి దాని చుట్టూ చీల మన్నుతో బిగించి ఏడు దినములు వండిన భస్మమగును. ఆ భస్మమును నీటిలోనైనను లేక భోజన పదార్థములో కలిపి ఇచ్చిన అది తిన్న స్త్రీ తప్పక వశమగును. ఈ సిద్ధక్రియ కామ శాస్త్రజ్ఞుల చేత కనిపెట్టబడినది.

19. శనివారము రోజున ధనిష్ట నక్షత్రము వచ్చిన రోజు తుమ్మవేరును తెచ్చి దానిని చూర్ణముచేసి, స్త్రీ పురుషునిపై చల్లినను, లేక పురుషుడు స్త్రీపై చల్లినను పరస్పర వశులయి యుందురు.

20. ఉమ్మెత్త విత్తులు, హారతి కర్పూరము, తేనె ఈ మూడింటిని తలపుర్రెలో మర్దనచేసి నుదుట తిలకము ధరించిన పురుషుడు గాని, స్త్రీ గాని ఆ తిలకం ధరించిన వారిని చూచినంతనే వశులగుదురు.

21. "ఓం నమో ఊర్వశీసుపారీ కామునీగారీ ఖరీపియారీ మంత్ర వడీలగావూలో హిహి యా కల్తే జూలాపైతోడి జీవతాచాటే పగతలీ మూహా సంగమ శాన్సో వశ్యవహే యతోయతీ హనమంతకీ అను శబ్దసాచా పిండకాచా పూరోమంతల్ ఈశ్వరోవాచా" ఈ మంత్రమును సూర్యగ్రహణమునాడు (10000) సార్లు జపించిన సిద్ధియగును. అటుపిమ్మట వక్కకు ఏడుసార్లు మంత్రించి ఆ

వక్కను తినిపిస్తే తిన్నవారు తప్పక వశమగుదురు.

22. తెల్లజిల్లేడు వేరు విధియుక్తముగా గొనితెచ్చి దానిని గంధము తీసి మూల మంత్రము (108 సార్లు) మంత్రించి ప్రతిదినము తిలకము ధరించిన యెడల తాను వలచిన స్త్రీ వశమగును.

23. దీపావళినాడు తెల్లపువ్వులను గొనితెచ్చి వాటిని సవ్యముగా గానుగలో త్రిప్పి నూనెలో తీసి ఆ నూనెకు మూల మంత్రము (108 సార్లు) మంత్రించి స్త్రీ శిరస్సుకు వ్రాసిన ఆ స్త్రీ తప్పక వశమగును.

24. పుష్యమీ నక్షత్రంనాడు అమావాస్య రోజున రాత్రివేళలో చితాభస్మములు తెచ్చి అందులో నెమలి మలమున్ను, హరిదళము, వెలిగారము యీ మూడు వస్తువులు నూరి ఆ భస్మములో కలపవలెను, పాడి పదార్థములో అద్దిన దారము కోరిన వారిపై వేస్తే వారు తప్పక వశమవుదురు.

25. పుష్యమీ నక్షత్రయుక్త ఆదివారము రోజున చాకలివాని కాలి క్రింద మన్నును తెచ్చి తాను వలచిన స్త్రీపై చల్లితే తప్పక వశమగును.

26. రతిజేయు సమయంలో పురుషుడు తన వీర్యమును ఎడమ చేతి లో తీసుకొని ఆ స్త్రీ యొక్క ఎడమ పాదునకు (అరికాలునకు) పూసిన ఆ స్త్రీ వశురాలై దాసివలె పడియుండును. ఇందులో నెంతమాత్రము సందేహంలేదు.

27. తన వీర్యమును స్త్రీ యొక్క స్తనములకు వ్రాసినా, తినేలా, మింగేలా చేసినా ఆ స్త్రీ నమ్మకంగా ఎన్నటికీ విడిపోదు.

28. కుంకుమ, చందనము, గోరోజనము, భీమసేన కర్పూరము (పచ్చ కర్పూరము) ఈ వస్తువులు కలిపి గంధము తీసి తిలకము ధరించినచో ఎటువంటి స్త్రీ యైనను వశమగును.

29. స్మశానమునుండి మనుష్యుని తలపుర్రెను తెచ్చి అందులో ఉమ్మెత్త విత్తులను, కర్పూరమున్ను ఈ రెండు వస్తువులు తేనెతో చక్కగా మర్దనచేసి తిలకము పెట్టుకున్న యెడల ఎటువంటి స్త్రీ పురుషులయినా వశీభూతులగుదురని నాగార్జున తంత్రమందు చెప్పబడి యున్నది.

30. భుజపత్రి మీద తాను వలచిన స్త్రీ పేరు వ్రాసి, తేనెలో ముంచు చుండిన (40) రోజులలో ఆ స్త్రీ వశమగును.

## పురుష వశీకరణం

ఈ యోగములన్నియు పురుషుని వశము చేసికొనుటకు గాను స్త్రీలు ఆచరింపదగినవి.

1. గోరోజనము, తామరాకులు, అరటిపట్ట రసములు నూరి తిలకము పెట్టుకొన్నచో పురుషుడు కఠినమైన మనస్సు గలవాడయినను వశమగును.

2. దానిమ్మ చెట్టును సమూలంగా తీసికొని వచ్చి దాని భాగములు అన్నియూ (ఆకు, కాయ, పూవు, పట్ట, వేరు) తెల్లఆవాలతో నూరి దేహమునకూ పూసుకొనవలెను. పురుషుడు పూసుకున్న స్త్రీకి వశుడై యెడబాయకుండును.

3. కృష్ణాంగకర చతుర్దశినాడు గుండువక్క నొకటి మింగి మరునాడు విరోచనమైన పిమ్మట ఆ వక్కను తీసి బాగా కడిగి ముక్కలుచేసి తాంబూలంలో ఆ వక్క పలుకులు పెట్టి ఇచ్చిన యెల ఎంతటి కఠిన హృదయుండయిన పురుషుడైనా వశమై యెడబాయకుండా యుండగలడు.

4. తెల్లని పువ్వులుగల ముత్తువ పులుగము చెట్టును సమూలముగా తెచ్చి కన్యపడుచుచేత నూరించి పురుషునిపై చల్లిన వశమగును. లేక పురుషుడు స్త్రీపై చల్లినను స్త్రీ వశమగును. ఇది సిద్ధిక్రియ.

5. తెల్లగంటేన వేరు, తెల్లగరిక వేరు, తెల్లములక వేరు ఈ మూడింటినీ స్త్రీ తాంబూలములో పెట్టి పురుషునిచేత తినిపించిన ఆ పురుషుడు వశమగును. లేక పురుషుడు స్త్రీకి తినిపించిన స్త్రీ వశమగును.

6. సహదేవి చెట్టును గ్రహణకాలమందు సమూలంగా పెల్లగించి తెచ్చి, పసుపులో కలయనూరి తిలకం పెట్టుకొన్న పురుషుడు వశమగును.

7. తలపుర్రెను ఆత్మజలముతో నూరి ఆ గంధమును పురుషుని తలకు నూనెతో జేర్చి రుద్దినా ఎటవంటి కఠిన హృదయుడైనా వశమగును.

8. నాలుక పాకుడులో ఉప్పును కలిపి భోజనపానాదులతో ఇచ్చిన ఎంతటి కురూపి స్త్రీ అయినా పురుషుడు దాసుడై యుండును.

9. ఆదివారమునాడు తులసీ బీజములను సహదేవిరసంతో నూరి భగమునకు పూసుకొని ఏ పురుషునితో స్త్రీ రమించునో ఆ పురుషుడు దానికి

వశీభూతుడయి యుండును అని బృహత్ కౌతురత్నాకరమందు చెప్పబడి యున్నది.

10. తులసి యాకులను కోసుకొని వచ్చి నీడలో ఎండించి, అశ్వగంధం మరియు గంజాయి విత్తులను జేర్చి కపిల గోవుపాలతో చక్కగా మర్దించి ప్రతిరోజు ఉదయం నాలుగు మాసముల ప్రమాణం ఏ స్త్రీ అయితే సేవించునో ఆ స్త్రీకి భగము బిగువై దానిని రమించిన పురుషుడు ఆమెను ఎడబాయకుండా నుండును.

11. ఉసిరికాయ (అమలక) రసముతో సింధూరకుంకుమ, గోరోజనము, కేసరి వస్తువులు కలిపి నూరి నుదుట తిలకంగా పెట్టుకొన్న పురుషులు వశీకరణమగును.

12. మనశీల, హారతికర్పూరం ఈ రెండును అరటిదుంప రసంతో నూరి తిలకం పెట్టుకొని చూచిన స్త్రీ పురుషులు పరవశులై యుందురు. ఈ యోగం దత్తాత్రేయ తంత్రములో శంకరుడు దత్తాత్రేయునకు బోధించినది.

13. గోరోజనము, వేపచేదు, మయూరశిఖి వీటిని నెయ్యి తేనెలో బాగా మర్దనచేసి స్త్రీ యొక్క భగమునకు లేపన మొనర్చుకొన్న తరువాత ఏ పురుషునితో రతిజేయునో ఆ పురుషుడు ఎల్లకాలం ఆ స్త్రీని వదలడు.

14. ఏదైనా పిండిని తడిపి, చక్కగా పిసికి, దానిలో తన ఎడమ పాదమును మోపి ఆ పాదంమేర మాత్రం పిండి తీసుకొని ఆ పిండితో రొట్టెనుజేసి మంగళవారము లేక ఆదివారమునాడైనా పురుషునికి తినిపించిన తిన్న పురుషుడు తప్పక వశమగును.

15. పురుషుడు తనను వదలిపెట్టి వేరే స్త్రీకి వశుడైయుండునో ఆ పురుషుని కుడికాలు క్రింది మన్నును తెచ్చి, అందులో తొండయొక్క రక్తమును కలిపి బొమ్మనుచేసి భూమిలో పాతాలి. ఆ స్థలమున ప్రతిదినం మూత్రము చేయుచుండవలెను. అట్లు చేసిన తన పురుషుడు మరల తనను తప్పక ప్రేమించి దగ్గరికి వచ్చి యెడబాయడు.

**మంత్రము :**

"ఓం మహాయక్షిణీపతింమే వశ్య కురుకురుస్వాహా" మంత్రాన్ని 1008 సార్లు జపం చేసి శుద్ధి చేసుకోవాలి. తర్వాత పై చెప్పిన అవసరాలకు 108 సార్లు జపం చేసి ఉపయోగించవలెను.

**రాజవశీకరణం మంత్రము**

"ఓం నమో భాస్కరాయత్రిలోకాత్మనే (అముక) మహీపతింమే కురుకురుస్వాహా" ఈ మంత్రమును గురుబోధ పొంది 1008 సార్లు జపించిన సిద్ధియగును. ఆ పైన నీ దిగువ నుదహరించిన ప్రయోగమునకు 108 సార్లు జపము చేసిన కార్యం సఫలమగును.

1. కుంకుమపువ్వు, గంధము, హారతి, కర్పూరం, తులసీ దళములు, వీటిని కలిపి ఆవుపాలతో నూరి తిలకం పెట్టుకున్నచో అందరూ వశులగుదురు.

2. ఆదివారం రోజున తూర్పుదిశకు పాకిన ఉడుకు వేరును తీసికొని వచ్చి, మంత్రోక్తంగా పూజించి దగ్గర నుంచుకొనిన వశమగుదురు.

3. పుష్యమీ నక్షత్రం ఆదివారం రోజున ఉత్తరేణి విత్తులను తెచ్చి భోజనమందు గాని, పాలలోగాని,కలిపి తినిపించిన యెట్టి కఠినహృదయుండైనను వశమగును.

4. గుడ్లగూబ ఈకెను తెచ్చి మేక రక్తముపై భూర్జ పత్రముపై "ఓం నమో అరుంధతీ అన్వస్థానీ మహారాజు ఛచీ పటుస్వామా" ఈ మంత్రమును వ్రాసి భుజమునకు కట్టుకున్నచో రాజవశీకరణమగును.

5. గోరోజనం, మనశీల, కుంకుమపువ్వు, వీటిని కలిపి నూరి నుదుట బొట్టు పెట్టుకున్న యెడల రాజసభా వశీకరణమగును.

6. తూర్పుదిక్కు పాకిన మైదాకు చెట్టు వేరును మంత్రయుక్తంగా గొని తెచ్చి తాయిత్తులో పెట్టి, భుజమునకు కట్టుకున్న రాజవశీకరణమగును.

**వశీకరణ విధానము మంత్రము**

"ఓం నమః సర్వలోకవశం కరాయ కురుకురుస్వాహా" ఈ మంత్రమును మొదట 1008 సార్లు జపించిన శుద్ధియగును. అటుపిమ్మట నీ దిగువ నుదహరించిన వాటికి 108 సార్లు జపించిన కోరిక నెరవేరును. అనగా సర్వజన

వశీకరణమగుదురు.

1. మఱ్రివేరును నీటిలో అరగదీసి ఆ గంధమును విభూతిలో కలిపి నుదుట తిలకము పెట్టుకుంటే సర్వజనులు అతిప్రీతిగా మాట్లాడుదురు.

2. పుష్యమీ నక్షత్రమునందు తెల్లగలిజెరి వేరును గొనితెచ్చి పంచలోహపు తాయిత్తులో పెట్టి మంత్రయుక్తంగా పూజచేసి భుజమునకు కట్టుకుంటే సర్వజన వశీకరణమగును.

3. గోరోజనం, నేల ఉసిరివేళ్ళను గంధము తీసి నుదుట తిలకం పెట్టుకొన్నచో సర్వజన వశీకరణమగును.

4. ఆదివారము అమావాస్యనాడు మేడిచెట్టు పూజచేసి దాని వేరును కోసుకొని వచ్చి, గంధము తీసి నుదుట తిలకం బెట్టుకొనినను, లేదా అదే వేరుని తాంబూలములో పెట్టి ఇచ్చినను సర్వజన వశీకరణమగును.

5. కుంకుమపువ్వు, గ్రంధి, తగరం, చెంగల్వకోష్టు, హరిదళము, మనశీల, వీటిని అనామికా వ్రేలి రక్తముతో కలియనూరి తిలకం ధరించిన సర్వజన వశీకరణమగును. ఇది సిద్ధక్రియ.

6. తెల్ల గురివిందలను దెచ్చి, నీడన యెండించి, కపిలగోవుపాలతో గంధం తీసి తిలకము పెట్టుకున్నను, లేక తెల్ల గురివింద వేరుని ఇదే ప్రకారముగా చేసి గంధం తీసి తిలకము ధరించినను సర్వజనులు వశమగుదురు.

7. తెల్లజిల్లేడు వేరుని తెచ్చి నీడలో యెండించి, కపిలగోవు పాలతో నూరి, నుదుట తిలకము పెట్టుగొన్న సర్వజనులు ప్రీతిగా చూతురు.

8. మారేడు ఆకులను తెచ్చి, మేకపాలతో నూరి, తిలకము పెట్టుకున్న యెడల సర్వజన వశీకరణమగును.

9. తులసి చిగుళ్ళు, హరిదళమును నల్లావు పాలతో నూరి తిలకం పెట్టుకుంటే సర్వజనులు వశులగుదురు.

10. కలబందదుంపను నెల్లికూర విత్తులతో నూరి తిలకము పెట్టుకుంటే సకల జనులు ప్రీతిగా మాట్లాడుదురు.

11. కుంకుమ, కర్పూరము, గోరోజనము, తులసీపత్రములు, కస్తూరి వీటన్నిటిని కలిపి చక్కగా నూరి కొబ్బరి నూనెతో వశీకరణ మంత్రమును 121

సార్లు మంత్రించి, అనామికా వ్రేలితో తిలకము పెట్టుకున్న యెడల సర్వజనులు వశమగుదురు.

12. పూర్వ ఫల్గుణి నక్షత్రమందు తోటలోకి పోయి దానిమ్మ చెట్టుకు పూజచేసి, తూర్పు దిక్కున వుండే కొమ్మను తీసుకువచ్చి, కుడిచేయి దండకు తాయెత్తులో పెట్టి, కట్టుకుంటే సర్వజనులు ప్రీతిగా మాట్లాడుదురు.

13. విష్ణుకాంత బీజముల నుంచి ప్రయత్న పూర్వకంగా తైలంతీసి, దీపం ముట్టించి కాటుక మసితో కాటుక చేసుకోవాలి. ఆ కాటుకను నేత్రములందు పెట్టుకున్న చక్రవర్తి వంటివాడైనను వశమగును. ఈ క్రియ శుద్ధతా పూర్వకముగా చేయబడును.

14. పుష్యమీ నక్షత్రమందు ఎర్రగన్నేరు చెట్టు పూవులు, భరణీ నక్షత్రమందు ఫలములు, విశాఖ నక్షత్రమందు శాఖలు, హస్తా నక్షత్రమందు ఆకులు, మూల నక్షత్రమందు వ్రేళ్ళు ఈ ప్రకారముగా తెచ్చి అందులో కర్పూరం, గోరోజనం, కుంకుమ వేసి చక్కగా మర్దించి యీ దిగువ వ్రాయబడిన మంత్రమును 108 సార్లు మంత్రించి నుదుట బొట్టు పెట్టుకుంటే సర్వజన వశీకరణమగును.

**మంత్రము**

"ఓం-హ్రీం-హ్రీంకాబిక అలనీ హ్రీం-హ్రీం-క్లౌం-క్లౌం-ఫట్"

15. 'ఓం హం హం హం ఓం లం లం లం క్రాం క్రాం ఓం హుం......' ఈ మంత్రమును శుక్ల సోమవారము మొదలుకొని పౌర్ణమి వరకు ప్రతిదినం తప్పకుండా 1100 సార్లు జపం చేయవలెను. పౌర్ణమినాడు యధాశక్తి అన్నదానము చేయవలెను. అట్లు చేసిన సర్వజన వశీకరణమగును.

16. పుష్యమీ నక్షత్రమందు తెల్ల గురివింద వేరుని గొనివచ్చి తాయత్తులో పెట్టి చేతికి కట్టుకున్న యెడల సర్వజన వశీకరణమగును.

17. ఆదివారము అమావాస్య రోజున రక్త గురివింద వేరుని విధి యుక్తముగా గొనివచ్చి దగ్గరనుంచుకొనిన సర్వజన వశీకరణ మగును.

**ఆకర్షణకు**

1. తులసీ బీజముల చూర్ణమును, సహదేవి రసములో కలిపి తిలకము పెట్టుకున్న అతని జూచిన సర్వజనులు మోహితులగుదురు.

2. కృష్ణాంగరక చతుర్దశి రోజున విష్ణుకాంత వేరుని దెచ్చి దగ్గర ఉంచుకొనిన సర్వజన మోహనులగుదురు.

3. ఆదివారము అమావాస్య రోజున ప్రాతఃకాలమున శుచిర్భూతుడై బ్రహ్మదండి చెట్టు వద్దకుపోయి విధి యుక్తకముగా శోడశోపచార పూజచేసి దాని వేరుని దెచ్చి గంధముతీసి తిలకముగా ధరించిన ఎడల సర్వజనులు మోహనమగుదురు.

4. సింధూరము కేసరి గోరోజనమున్ను ఈ వస్తువులు ఉసిరికాయ రసమున నూరి తిలకము పెట్టుకొనిన సర్వజన మోహనమై యాతని ముఖము తేజోమయముగా ఉండును.

5. తెల్లజిల్లేడు వేరుని అరటిదుంప రసముతో గంధముతీసి, తిలకము పెట్టుకొనినచో ఆ పురుషుడు ఎంత కురూపి అయినను చూచువారలకు నవమన్మదునివలె కనిపించును. ఇది సిద్ధియోగము.

6. గుంటగలిజెర, ఉత్తరేణి, సహదేవి, వావిలి ఆకులను వీటిని నీడలో ఎండించి, చూర్ణము చేసి, తిలకం ధరించిన ఎంత కురూపి పురుషుడైననూ లేక స్త్రీ అయినను సౌందర్యవంతులుగా చూచువారలకు కనిపించెదరు.

7. బ్రహ్మదండి వేరుని ఆదివారము రోజున తెల్లగురివింద రసముతో గంధము తీసి తిలకము ధరించిన సర్వజన మోహితులగుదురు.

8. మారేడు ఆకుని (బిల్వపత్రిని) నీడలో ఎండించి కపిలగోవు పాలతో నూరి తిలకము ధరించినచో లోక మోహనమగును.

9. కస్తూరి, శ్రీగంధముతో చేర్చి నుదుట బొట్టు పెట్టుకొనిన సర్వజన మోహనం.

10. తుంగ గడ్డలను కన్యపడుచుచే నూరించి దేహమునకు పూసికొనిన సర్వజన మోహనం.

11. పసుపుతో స్వచ్ఛంగా చేయబడిన కుంకుమ, భీమసేన కర్పూరము, కేసరి యీ వస్తువులు ఆవు పాలతో నూరి తిలకం పెట్టుకొనిన లోక మోహనం.

**పిల్లలు పుట్టుటకు :**

1. స్త్రీ ఋతుస్నానం చేసిన తర్వాత మోదుగ చిగుళ్ళను పాలతో కలిపి వారము దినములు సేవించి, సన్న బియ్యపు అన్నం, పెసరపప్పు, పాలు

ఇటువంటి స్వల్పాహారములను భుజించుచు భర్తతో సంగమ మొనరించిన వెంటనే గర్భం నిలుచును.

2. ఆదివారం పుష్యమీ నక్షత్రమందైనా లేక కృష్ణాంగారక చతుర్దశీనాడైనా సహదేవి చెట్టుని సమూలముగా దెచ్చి నీడు ఎండించి, చూర్ణముగావించి ఏడు దినముల వరకు ఏకవర్ణముగల ఆవుపాలతో సేవించిన తప్పక గర్భం నిలుచును.

3. కృష్ణాంగారక చతుర్దశి రోజున కృష్ణవర్ణముగల విష్ణకాంత వ్రేళ్ళను దెచ్చి మేకపాలతో నూరి సేవించిన స్త్రీ తప్పక గర్భం దాల్చి పుత్రవతి యగును.

4. నాగకేసరముల చూర్ణమును తొలిచూలు ఆవుపాలతో ఋతువైన యేడు దినంబులు తప్పకుండా సేవించుచూ వచ్చిన సంతానము కలుగును.

5. పల్లేరు కాయలను వావిలాకు రసంతో మూడు రాత్రులు లేక అయిదు రాత్రులు సేవించిన యిల్లాలు తప్పక గర్భం దాల్చి పుత్రవతియగును.

6. పుష్యమీ నక్షత్రం ఆదివారం రోజున పాపరవ్రేళ్ళను దెచ్చి ఏకవర్ణముగల ఆవుపాలతో నూరి ఏడు దినములు సేవించిన స్త్రీకి గర్భం నిలుచును. ఈ యోగం ననుసరించుచూ భయమూ, కోపమూ కలుగకుండ శాంతంతోవుండి భర్తతో ప్రియముగా మాటలాడుచు, తెచ్చి రమించుచుండిన తప్పక గర్భవతియగును.

7. నల్లదంతెన చెట్టును సమూలంగా తెచ్చి చూర్ణంచేసి బర్రె వెన్నలో కలిపి ఋతుకాలం మొదలుకుని వరుసగా ఏడు దినముల వరకు ప్రతిదినము కుంకుడు గింజంత ప్రమాణంలో మాత్రగా జేసికొని, సేవించుచూ బర్రె పాలు త్రాగిన వంధ్యత్వం కవలివంధ్యత్యం తప్పకుండా తొలగిపోయి సత్సంతానం పొందుదురు.

8. పిల్లి వేండ్రం వేళ్ళను పుష్యమీ నక్షత్రయుక్త ఆదివారం రోజున వచ్చి, బర్రెపాలతో నూరి ప్రతిదినం తులమున్నర ప్రమాణముగా మాత్రలు కట్టి ఏడు దినముల వరకు సేవించుచూ వచ్చిన గొడ్రాలినం పోయి మంచిసంతానం కలుగును.

9. ఆదివారం రోజున కన్యపడుచు స్నానంచేసి సూర్యుని కెదురుగా కూర్చుని అపసవ్యంగా రాట్నమును త్రిప్పుతూ నూలువడికి, ఆ నూలుపోగులు